



గంభీరావుపేట: రాజుపేటలో కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో కొండూరి, సిరిసిల్ల రూరల్: మండెపల్లిలో ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

# పేదల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

- కేటీఆర్ సహకారంతో ప్రగతి బాట
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి
- రామన్నకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్‌కు మద్దతు పలుకుతున్న ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ అసోషియేషన్ సభ్యులు

గంభీరావుపేట, నవంబర్ 21: స్వరాష్ట్రంలో పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, సంక్షేమ పథకాలు పొందిన వారు ఓటు వేసే ముందు తికమక పడవద్దని, తిన్న రేవును తలుస్తూ మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని రాజుపేటలో మంగళవారం మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో గ్రామస్తులతో కలసి పాల్గొని ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించి మాట్లాడారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూరు చేసిందని, కేటీఆర్ సహకారంతో రాజుపేట ప్రగతి బాటలో నడుస్తున్నదని పేర్కొన్నారు. కరంటు, సాగు, తాగు నీరు, మౌలిక వసతులను దృష్టిలో ఉంచుకుని కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఇక్కడ సర్పంచ్ అల్లె సత్యం, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్షహన్మాండ్లు, ఉపసర్పంచ్ కిష్టయ్య, నేతలు వంగ సురేందర్‌రెడ్డి, అల్లె సత్యం, సముద్రాల రమేశ్, గొల్ల నరేశ్, అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, దిడ్డి బాలరాజు, నర్సింహులు, రాజిరెడ్డి, మురికె సురేశ్, లింగం, దిడ్డి చంద్రకళ, రాజమణి, భాగ్య, శేఖర్, భవిత, దేవయ్య, యూత్ సభ్యులు ఉన్నారు.

### బీఆర్ఎస్‌ను ఆశీర్వదిద్దాం..

కులాలవారీగా సంఘ భవనాలు నిర్మిస్తూ మన ప్రాంతాలను ప్రగతి బాటన నడిపిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి ఆశీర్వదిద్దామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మండల మున్నూరు కాపు కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న మున్నూరు కాపు కుటుంబ సభ్యుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఐక్యతతో ఉంటూ సభ్యులంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని అభివృద్ధిని కొనసాగించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, మండలాధ్యక్షుడు కూర సురేశ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కమటం రాజేందర్, జిల్లా నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, గంద్యాడపు రాజు, నంది కిషన్, వడ్నాల నర్సయ్య, మీసం రాజం, బోయన్నగారి శ్రీనివాస్, నిరంజని, పొన్నాల నారాయణ, ఆయా సంఘాల గ్రామాధ్యక్షులు, సభ్యులు ఉన్నారు.

### కేసీఆర్ పాలనలో బతుకులు బాగైనయి

వీర్నపల్లి, నవంబర్21: సమైక్య రాష్ట్రంలో ఆగమైన మన బతుకులు సీఎం కేసీఆర్ పాలనలో మంచిగయినయని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం అడవిపదిరలో బీఆర్ఎస్ అభ్యర్థి కేటీఆర్‌కు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కేటీఆర్ సహకారంతో మారుమూల వీర్నపల్లిని మండలంగా ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినంక మిగిలిన పోడు రైతులకు పట్టాలిస్తామని పేర్కొన్నారు. అసైన్డ్ భూములున్న రైతులకు యాజమాన్య హక్కులు కల్పించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. రైతు బీమా తరహాలో కేసీఆర్ బీమా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మితే నట్టేట మునిగినట్లేనని తెలిపారు. రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్‌కు ఓటు వేస్తారో..మూడు గంటలు ఇస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటేస్తారో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కేటీఆర్ గెలుపుతోనే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందు జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల మహిళలతో కలిసి రెండు గంటల పాటు నృత్యం చేశారు. ఇక్కడ సర్పంచులు ఎడ్ల సాగర్, పాటి దినకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గుగులోత్ కళ, గ్రామాధ్యక్షుడు సుదర్శన్, నేతలు భాస్కర్, తిరుపతిరెడ్డి, సంతోష్, లచ్చయ్య, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, రంజిత్, చంద్రం, రామస్వామి, రాజు ఉన్నారు.

### రామన్నకే పట్టం కడుదాం

సిరిసిల్ల టౌన్, నవంబర్ 21: అభివృద్ధి ప్రదాత రామన్నకే మరోసారి పట్టం కడుదామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో రూపొందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కేటీఆర్‌కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. 3వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఇంటింటికీ వెళ్లి మంత్రి కేటీఆర్‌ను గెలిపించుకుందామని, మూడోసారి కేసీఆర్‌ను సీఎంను చేసుకుందామని ప్రచారం చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు, వార్డు కమిటీల అధ్యక్షులు, బూత్ కమిటీల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

### మంత్రి కేటీఆర్ మాస్కులతో ప్రచారం

జిల్లా కేంద్రంలోని శివనగర్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వినూత్నంగా నిర్వహించారు. మంత్రి కేటీఆర్ ఫేస్ మాస్కులను ధరించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ పాల్గొన్నారు.

### అన్ని వృత్తులకు సహకారం..

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 21: సకల వృత్తులకు ప్రభుత్వం సహకారం అందించిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేర్కొన్నారు. మంగళవారం దూస శ్రీనివాస్, చిట్టి సతీశ్ ఆధ్వర్యంలో మండల ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ అసోషియేషన్ సభ్యులు బీఆర్ఎస్‌కు మద్దతు పలికారు.



సిరిసిల్ల టౌన్: శివనగర్‌లో మంత్రి కేటీఆర్ ఫేస్ మాస్కులతో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



వీర్నపల్లి: అడవిపదిరలో మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్

పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, నర్సింహులు ఉన్నారు.

### ప్రజా ఆశీర్వాదంతో అఖండ విజయం

సిరిసిల్ల రూరల్, నవంబర్ 21: మంత్రి కేటీఆర్ మరోసారి సిరిసిల్ల ప్రజల ఆశీర్వాదంతో అఖండ విజయం సాధిస్తారని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. మంగళవారం తంగళ్లపల్లి మండలం మండెపల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి భారీర్యాలీ నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ నెల 30 జరిగే పోలింగ్‌లో గంపగుత్తగా మంత్రి కేటీఆర్‌కు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, సర్పంచ్ గనప శివజ్యోతి, ఎంపీటీసీ బుస్స స్వప్న, గనప మదన్‌రెడ్డి, బుస్స లింగం, గ్రామాధ్యక్షుడు డాక్టర్ నక్క రవి ఉన్నారు.

### కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలె

సిరిసిల్ల రూరల్, నవంబర్ 23: సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత, మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస కోరారు. తంగళ్లపల్లిలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఇక్కడ ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, అంకారపు రవీందర్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, విజేందర్‌రెడ్డి, క్యారం జగత్, చందు, సద్ది రోజా, సాహేద బేగం, నస్రీన్, ఉమా శంకర్, అనిల్‌గౌడ్, పరశురాములు, భిక్షపతి, ఎండీ హమీద్, జగత్, దొంతినేని చంద్రరావు, తాంద్ర రవీందర్‌రావు, కర్నే బాలయ్య, గొడిశెల నీరజ, సత్తు వెంకటరెడ్డి, మహేశ్, మల్లేశం, శ్రీనివాస్, దేవయ్య, శోభన్ ఉన్నారు. అలాగే డైనమిక్ ఫౌండేషన్ సభ్యులు నేరెళ్లలో ఇంటింటా ప్రచారం చేశారు. మ్యానిఫెస్టో పత్రాలను అందిస్తూ, కేటీఆర్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చైర్మన్ దుబ్బాక రమేశ్, సభ్యుడు దుబ్బాక శ్రీనివాస్ ఉన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, జ్యోతినగర్, ముష్టిపల్లి, పెద్దూరు, సర్దాపూర్, బోనాల, చిన్నబోనాల, జగ్గరావుపల్లె, సర్దాపూర్, డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాల్లో ఓట్లను అభ్యర్థించారు. ఇక్కడ ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు, విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు దడిగెల శ్రావణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యానాయక్, పోచవేణి సత్య, పోచవేణి ఎల్లయ్యయాదవ్, పాతూరి రాజిరెడ్డి, కల్లూరి లత, మధు, ఒగ్గు ఉమారాజేశం, బుర్ర లక్ష్మి, మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణారావు, బీఆర్ఎస్ నేతలు గంద్ర రమేశ్‌రావు, జూపల్లి శ్రీనాథరావు, బూర నరేశ్‌కుమార్, గుగిల్ల అజయ్, బూర తిరుపతి, నర్మేట ప్రభుదాస్, కోల నర్సయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, షేక్ అలీ, కంది భాస్కర్‌రెడ్డి ఉన్నారు.





సిరిసిల్ల రూరల్: తంగళ్ల పల్లి లో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు, నేతలు, నేరెళ్లలో ఇంటింటా ప్రచారం చేస్తున్న డైనమిక్ ఫౌండేషన్ సభ్యులు, బస్వాపూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు